ఐటీ, కార్పొరేట్ సంస్థల్లో ప్రవేశానికీ, ఎదుగుదలకూ దోహదపడే నైపుణ్యాల్లో డొమైన్ పరిజ్ఞానం ఒక్కటి మాత్రం గ్రాడ్యుయేషన్‌లో విద్యార్థులు నేర్చుకుంటారు. మిగతావన్నీ సాధన చేసి అలవర్చుకునేవే. సబ్జెక్టు బలంతో పాటు ఈ నైపుణ్యాలు వెంట ఉంటే తిరుగులేని బలగం మీ తోడు ఉన్నట్టే!

ఫ్రెషర్లకు ఇవే బలం, బలగం!

'ఐటీ నియామకాల్లో స్తబ్ధత ఆవరించింది. ఆఫర్ లెటర్ పంపిన ఉద్యోగాలు ఆవిరి అవుతున్నాయి... ఆర్థిక మాంద్య భయాలతో కంపెనీలు ముందే మేల్కొంటున్నాయి. కొత్త నియామకాల విషయంలో తత్తరబాటుతో వ్యవహరిస్తున్నాయి... ప్రతి పదిమంది ఐటీ గ్రాడ్యుయేట్లలోనూ ఒకరినే కొలువు వరిస్తోంది..'

ఇలాంటి వార్తలూ, ప్రకటనలూ, పరిశ్రమ ప్రముఖుల వ్యాఖ్యలూ విన్నప్పుడు సహజంగానే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థుల్లో కలవరం కనిపిస్తోంది. కానీ కొన్ని నైపుణ్యాలు కైవసం చేసుకున్నవారిని కంపెనీలు ఎప్పుడూ కాదనలేవు. ఎంత గడ్డు పరిస్థితిలోనయినా అత్యుత్తమ అభ్యర్థి తారస పడితే కంపెనీలు అన్ని షరతులనూ తోసిరాజని లోపలికి తోవచూపుతాయి.

ఆఫర్ లెటర్‌తోనే ఆనందపడే రోజులు పోయాయి. ఐటీ, కార్పొరేట్ రంగంలో ఆఫర్ లెటర్ అంతిమంగా అపాయింట్‌మెంట్ ఆర్డరుగా మెయిల్ అందుకోవడానికి ఉద్యోగార్థి నుంచి మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలుంటున్నాయి. ఈ చొరవ కొరవ డిందో అంతే.. కంపెనీలు మొహం చాటేస్తున్నాయి. విద్యార్థి గ్రాడ్యుయేషన్ చేసిన సబ్జెక్టులపై పట్టు, ప్రభావవంతమైన భావ వ్యక్తీకరణ, బృందంలో ఇమిడిపోయే మనస్తత్వం, నాయకత్వ లక్షణాలు, కస్టమర్ సర్వీస్ వంటివి అలవర్చుకోవడంతో పాటు దృష్టి పెట్టాల్సిన అంశాలు మరికొన్ని ఉన్నాయి. సాంకేతిక నైపుణ్యాలను అభ్యర్థి సొంత డొమైన్ (సబ్జెక్టు)లో పరిశీలిస్తున్నందున ఇవన్నీ సాంకేతికేతర నైపుణ్యాలే.

విమర్శనాత్మక ఆలోచన (క్రిటికల్ థింకింగ్)

సమస్యా పరిష్కర్త కావాలంటే ఉద్యోగికి విమర్శనాత్మక ఆలోచనా దృక్పథం ఉండాలని నేటి కంపెనీలు భావిస్తున్నాయి. చదువుల్లో అసాధారణ తెలివితేటలతో మెరిసే గ్రేడ్లు లేకపోయినా భిన్నమైన ఆలోచనా సరళి గల అభ్యర్థిని గుర్తించి గౌరవిస్తాయి.

కేటాయించిన పని చేయడంలో కంపెనీలు నాణ్యతను ఆశిస్తాయి. నిర్దేశించిన సూచనలను అనుసరించి క్రమశిక్షణ గల ఉద్యోగి ఎవరైనా విధులు నిర్వహిస్తారు. కానీ ఇచ్చిన పనిపై కాస్త ఆలోచన చేసి అవసరమైన సందేహాలు లేవనెత్తి, నివృత్తి చేసుకొని, విశ్లేషించుకునేవారు వేరు. వీరు ఇలా చేయవలసిన పనిని అన్వయించుకొని, మదింపు వేసుకొని తుది నిర్ణయానికి వచ్చి సమర్థంగా పూర్తిచేయగలుగుతారు. వీరికోసమే కంపెనీలు అన్వేషిస్తుంటాయి.

ఈ విధమైన ఆలోచనా ప్రవంతి గలవారిని విమర్శనాత్మక ఆలోచన గలవారిగా కంపెనీలు పరిగణిస్తున్నాయి. తమ ముందుకు వచ్చిన అభ్యర్థిలో క్రిటికల్ థింకింగ్ ఉందో లేదో పరిశీలించేందుకు కొన్ని కోణాల్లో ప్రశ్నలు అడుగుతాయి. అడిగే విషయాన్ని సావధానంగా చివరివరకూ వినడం, విన్నదానిపై సందేహ నివృత్తికి ప్రశ్నలు వేయడం, విశ్లేషణాత్మకంగా స్పందించడం, కాలేజీ ల్యాబ్స్‌లో, పాఠ్యపుస్తకంలో నేర్చుకున్నదాన్ని నిజజీవితంలో అన్వయిస్తూ చూడటం వంటి లక్షణాలు ఏ అభ్యర్థిలో కన్పించినా వారిని నియమించుకునేందుకు మంచి ప్యాకేజీతో ముందుకు వస్తాయి.

సమస్యా పరిష్కారం

మార్కెట్‌లో ఒక అవకాశాన్ని తీర్చే ఉత్పత్తి /సేవ తీసుకువచ్చే కంపెనీలు రాణిస్తాయి. మొబైల్‌లోనే వినియోగదారుడు షాపింగ్ చేసే అవకాశం కల్పించి ఆర్డర్ చేయగానే ఇంటికే వస్తువులను తీసుకొచ్చి ఈ-కామర్స్ విప్లవాన్ని సృష్టించిన అమెజాన్

ఇండియా ఆదాయం ఏటా భారీగా పెరుగుతూనే ఉంది. అలాగే ఒక సమస్యకు పరిష్కారం కనుగొనడం ద్వారానూ కంపెనీలు విరాజిల్లుతాయి. 1980-90లలో స్విట్జర్లాండ్ నుంచి ఎరువు తెచ్చుకున్న టెక్నాలజీలో బరువైన క్వార్ట్జ్ వాచీల స్థానంలో స్వల్ప పరిమాణం, తేలికగా స్లిమ్‌గా ఉండే వాచీ తయారీ అనేది పెద్ద సవాలు. దీన్ని అధిగమించి ఈ తరహా వాచీలను తీసుకువచ్చిన టైటాన్ ఎంత గొప్ప బ్రాండ్‌గా అలరారుతున్నదో తెలిసిందే.

అందుకే కంపెనీలకు కావలసింది- సవాలును స్వీకరించగలవారు, మేధా మథనం చేసి తగిన పరిష్కారాలు కనుగొనగలిగేవారు, సమస్యా పరిష్కార ఆలోచనా దృక్పథం ఉన్నవారు. వీరినే కంపెనీలు అక్కున చేర్చుకుంటాయి.

నిర్ణాయక సామర్థ్యం

అభ్యర్థిలో నిర్ణయం తీసుకునే శక్తి కూడా కంపెనీలకు అవసరం. ఫ్రెషర్‌గా ప్రవేశించి టీమ్‌లో ఒకరుగా పనిచేయాల్సి వచ్చినప్పుడు, ప్రతి అడుగులోనూ ఎవరూ చేయి పట్టి నడిపించరు. ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరిస్తూ స్వతంత్రంగా పనిచేయాల్సి ఉంటుంది. పనిరీత్యా ఎదురయ్యే సవాళ్లను కంపెనీ స్వరూపం, లక్ష్యాలు, తనకు అందించిన మార్గదర్శకాల మేర పరిష్కారాలు కనుగొనాల్సి ఉంటుంది. అందుకే ఉద్యోగార్థిలో ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉందా? లేక మరెవరో నిర్ణయం తీసుకుంటే బాగుండుననుకుంటారా? తార్కికంగా ఆలోచించి అందుబాటులో ఉన్న సమాచారం మేరకు జాప్యం జరగకుండా నిర్ణయం తీసుకోవడం, తీసుకున్న నిర్ణయ పర్యవసానాలకు బాధ్యత వహించే లక్షణం ఏ మేరకు ఉన్నాయో కంపెనీలు వివిధ రకాలుగా పరిశీలిస్తాయి. కేస్ స్టడీస్ ఇచ్చి పరిష్కరించమని కోరవచ్చు. ఊహాజనిత సమస్య ఇచ్చి ఛేదించాలనీ అడగవచ్చు.

సృజనాత్మకత నైపుణ్యమే

కవులు, రచయితలకే కాదు- క్రియేటివిటీ ప్రతిచోటా ఉత్తమ ఫలితాలనిస్తుంది. పని వాతావరణంలో సృజనాత్మకతతో వ్యవహరించిన ఉద్యోగి ప్రొడక్టివ్‌గా నిలుస్తాడు. పని వాతావరణంలో మూసగా చేయడానికి కాలం చెల్లింది. ఇలా చేసే పనులను ఆటోమేషన్, ఏఐలు మింగేస్తున్నాయి. ఎక్కడైతే ఉద్యోగి నిజమైన ఆలోచనలు అవసరమో, ఎక్కడైతే ఉద్యోగి సృజనాత్మకత అవసరమో.. ఆ కొలువులు మాత్రమే భవిష్యత్తులో నిలబడతాయి. మిగతావి అదృశ్యమవుతాయని పరిశ్రమ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేటాయించిన పనిని భిన్నంగా ఆలోచించి చేసే, ఎదురయ్యే సవాళ్లకు సృజనాత్మక పరిష్కారాలు చూడగలిగే ఉద్యోగి సేవలను కంపెనీలు విలువైనవిగా పరిగణిస్తాయి. అందుకే సృజనాత్మకత ఒక నైపుణ్యంగా, ఉద్యోగి జీవితంలో రాణింపజేసే సాధనంగా భాసిస్తోంది.

పదిమందిలో మాట్లాడగలగడం

ఫ్రెషర్‌గా కంపెనీలోకి ప్రవేశించాక బృందంలో పనిచేసేందుకు కమ్యూనికేషన్ చాలా అవసరం. ముందు ముందు తన బృందంలోని వారితోనే కాక కంపెనీలోని అపరిచిత సీనియర్ల ముందూ మాట్లాడాల్సి రావచ్చు. ప్రస్తుతం కంఎనీల అంతర్గత సమావేశాలను వర్చువల్‌గా నిర్వహిస్తున్నారు. వర్చువల్ వేదికలపైన లేదా సాధారణ సమావేశాల్లో సీనియర్లకు తను చేసిన పనిని వివరించడమో, ప్రెజెంటేషనో ఇవ్వవలసి రావచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారు ప్రసన్నులయ్యేలా క్లుప్త ప్రసంగాలు చేయడం నేర్చుకొని ఉండాలి. ఈ నైపుణ్యం గల ఉద్యోగులను కంపెనీలు గుర్తించి ముందుకు తీసుకువెళుతున్నాయి.

ప్రణాళిక, వృత్తిపర వైఖరి

నేటి ఐటీ, కార్పొరేట్ కంపెనీలు మరో రెండు లక్షణాలను కోరుకుంటున్నాయి. ఉద్యోగంలో రాణించేందుకు ప్రణాళిక, ప్రొఫెషనల్ వ్యవహార సరళి అవసరమని సూచిస్తున్నాయి. చాలామంది ఫ్రెషర్లు నేరుగా కళాశాల ప్రాంగణం నుంచి కంపెనీల్లోకి వస్తున్నందున వారిలో కొంతమందిలో ఈ సమస్యను గుర్తిస్తున్నాయి. చిన్న వయసులోనే ఉద్యోగం సాధించడంతో రోజువారీ పనిలో నిర్లక్ష్య వైఖరి, ఉదాసీనత వంటి దుర్లక్షణాలను కంపెనీల హెచ్ఆర్ బాధ్యులు తరచూ ఫిర్యాదు చేస్తున్నారు.

బృందంలో భాగంగా పనిచేసేటప్పుడు సమష్టి ప్రణాళికను అనుసరించడం, కార్యాలయానికి సకాలంలో హాజరుకావడం దగ్గర నుంచి బృందంలో వర్చువల్/ సాధారణ సమావేశాల్లో పాల్గొనడం వరకు వృత్తిపరమైన వ్యవహార శైలిని అలవర్చుకోవాలి.

కాలేజీలో వాతావరణం వేరు, కంపెనీల్లో పని సంస్కృతి వేరు. కొన్ని ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించిన వ్యవధిలో సాధించేందుకు కంపెనీలలో సమష్టిగా కృషి జరుగుతుంటుంది. ఈ స్ఫూర్తిని గుర్తించి ఫ్రెషర్లూ ప్రొఫెషనల్ పనితీరును వంటబట్టించుకొని కలిసిపోతేనే కంపెనీల్లో మనుగడ ఉంటుంది.

– యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

చదువు
10
e-mail: edc@eenadu.in
హైదరాబాద్ ఈనాడు
బుధవారం ఫిబ్రవరి 14, 2024

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఐఎంఎస్‌సీలో ఫ్యాకల్టీ

చెన్నైలోని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ (ఐఎంఎస్సీ)... డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 8 టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: ఫెలో-ఇ, రీడర్- ఎఫ్, ప్రొఫెసర్-జి, ప్రొఫెసర్-హెచ్.

అర్హత: ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్, కంప్యుటేషనల్ బయాలజీలో పీహెచ్‌డీ. 5 నుంచి 15 ఏళ్ల పరిశోధనానుభవం.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29-02-2024.

వెబ్‌సైట్: https://www.imsc.res.in/

వాక్-ఇన్స్

డీఆర్‌డీవోలో జూనియర్ రిసెర్చ్ ఫెలోలు

డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో), అహమద్‌నగర్ - 13 జూనియర్ రిసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హతలు: బీఈ/బీటెక్, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ, (ఎంఈ/ఎంటెక్/ఎంఎస్), నెట్, గేట్‌లో ఉత్తీర్ణత.

విభాగాలు: మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ)/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్, ఆటో మొబైల్ ఇంజినీరింగ్.

వేతనం: నెలకు రూ. 37,000 **వయసు:** 28 సంవత్సరాలు

ఇంటర్వ్యూ తేదీలు: 04-03-2024 నుంచి 07-03-2024 వరకు.

ప్రదేశం: వీఆర్‌డీఈ, పీఓ: మహన్నగర్, అహమద్‌నగర్- 414 006 (మహారాష్ట్ర) **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/drdo/

రైట్స్ లిమిటెడ్‌లో ఇంజినీర్లు

గుడ్‌గావ్‌లోని రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్ (రైట్స్ లిమిటెడ్)- ఒప్పంద పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ డిజైన్ ఇంజినీర్: 01 ★ సెక్షన్ ఇంజినీర్: 02 ★ ఎగ్జిక్యూటివ్: 01
★ డ్రాయింగ్ అండ్ డిజైన్ ఎక్స్‌పర్ట్: 01
★ అసిస్టెంట్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎక్స్‌పర్ట్ : 02

అర్హత: సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీతో పాటు పని అనుభవం.

విభాగాలు: సివిల్, అకౌంట్స్, ఎస్ అండ్ టీ, ఎలక్ట్రికల్ తదితరాలు.

వయసు: 55 సంవత్సరాలు మించకూడదు. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 22-02-2024. **ఇంటర్వ్యూ తేదీలు:** 21-02-2024 నుంచి 23-02-2024 వరకు. **ప్రదేశం:** శిఖర్, ప్లాంట్ నెం.1, లైజర్ వాలే, రైట్స్ భవన్, సెక్టార్, 29, గురుగ్రాం, హరియాణా. **వెబ్‌సైట్:** https://www.rites.com/Career

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

డేటా రిసెర్చ్

సంస్థ: డీబీ ప్రొడక్షన్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: కాంపిటిటర్ రిసెర్చ్ అండ్ అనాలిసిస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/d5dbad

ఆర్కిటెక్చర్

సంస్థ: ఆగ్‌రేడ్ ప్రై. లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: 3డీస్ మ్యాక్స్, ఆటోక్యాడ్, ఆటోడెస్క్ రెవిట్, ఆటోడెస్క్ స్కెచ్‌బుక్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5a74ed

వీడియో ఎడిటింగ్/ మేకింగ్

సంస్థ: టెక్‌గీక్జ్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.3,000-7,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో నైపుణ్యాలు
☛ internshala.com/i/49e055

ఆపరేషన్స్

సంస్థ: ఈస్ట్‌కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఎల్ఎల్‌పీ
స్టైపెండ్: నెలకు రూ.5,000+ ఇన్సెంటివ్స్
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: బిజినెస్ అనాలిసిస్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/3bf539

ఆపరేషన్స్

సంస్థ: హాక్ డిజిటల్ ఏజెన్సీ
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a325dc

కస్టమర్ సర్వీస్/ కస్టమర్ సపోర్ట్ (జర్మన్ ప్రొఫిషియన్సీ)

సంస్థ: వెబ్‌సైటబుల్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ
స్టైపెండ్: నెలకు రూ.2,000-5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, జర్మన్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/24255e

వర్డ్‌ప్రెస్ డెవలప్‌మెంట్

సంస్థ: మ్యాడ్‌క్విక్ డిజిటల్ ఏజెన్సీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, వర్డ్‌ప్రెస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/eafd8a

ముస్కురాహత్ ఫౌండేషన్‌లో

1. మార్కెటింగ్
స్టైపెండ్: ఒకే మొత్తంలో రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఎంఎస్-వర్డ్, ప్రయారిటైజేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a1f283

2. క్రౌడ్ ఫండింగ్
స్టైపెండ్: ఒకే మొత్తంలో రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఎంఎస్-వర్డ్, ప్రయారిటైజేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8409e7

3. వాలెంటీరింగ్
స్టైపెండ్: ఒకే మొత్తంలో రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఎంఎస్-వర్డ్, ప్రయారిటైజేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3ed8e8

4. ఫండ్ రైజింగ్
స్టైపెండ్: ఒకే మొత్తంలో రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఎంఎస్-వర్డ్, ప్రయారిటైజేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/142913

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: బ్రేక్ ద కోడ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 19
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/2bb95c

బీఎస్సీ తర్వాత ఉద్యోగం చేయాలంటే..?

బీఎస్సీ (బీజడ్‌సీ) గత ఏడాది పూర్తయ్యింది. ఎమ్మెస్సీ చేయాలనుకోవడం లేదు. ఏదైనా శిక్షణ తీసుకుని ఉద్యోగం చేస్తే బాగుంటుందనుకుంటున్నా. నా అర్హతకు ఏ ఉద్యోగాలు తగినవి?
- దుర్గాదేవి

సాధారణంగా బీఎస్సీ (బీజడ్‌సీ) చదివినవారికి అగ్రోనమిస్ట్, బయోకెమిస్ట్, బయో ఫిజిసిస్ట్, ఎపిడమాలజిస్ట్, ఫుడ్ సైంటిస్ట్, హార్టికల్చరిస్ట్, ఇమ్యునాలజిస్ట్, న్యూట్రిషనిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్... ఇలాంటి ఉద్యోగావకాశాలు ఉంటాయి. మీకు పీజీ చేసే ఉద్దేశం లేదు కాబట్టి ఏవైనా సర్టిఫికెట్/ డిప్లొమా కోర్సులు చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేయండి. హెల్త్‌కేర్ రంగంపై ఆసక్తి ఉంటే అనస్థీషియా టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, న్యూరో ఫిజియాలజీ టెక్నీషియన్, ఈఎన్‌టీ టెక్నీషియన్, ల్యాబొరేటరీ సేఫ్టీ, మెడికల్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్, ఆప్తల్మాలజీ, డెంటల్ హైజీనిస్ట్, డెంటల్ మెకానిక్, డెంటల్ ఆపరేటింగ్ రూమ్ అసిస్టెంట్, పల్మనరీ టెక్నీషియన్ లాంటి సర్టిఫికెట్ కోర్సులు చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు. ఫార్మా కంపెనీల్లో కెమిస్ట్‌గా, సేల్స్ రిప్రజెంటేటివ్‌గా కూడా పనిచేసే అవకాశాలుంటాయి. కోడింగ్‌పై ఆసక్తి ఉంటే మెడికల్ కోడింగ్‌లో శిక్షణ తీసుకొని మెడికల్ కోడర్‌గానూ ప్రయత్నాలు చేయవచ్చు. ఇవే కాకుండా- సీక్వెన్సింగ్, క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్, మాలిక్యులర్ బయాలజీ, బయో స్టాటిస్టిక్స్‌లో కూడా సర్టిఫికెట్ కోర్సులు చేయవచ్చు. బోధనరంగంపై ఆసక్తి ఉంటే ఉపాధ్యాయ శిక్షణ పొంది టీచర్‌గా స్థిరపడవచ్చు.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

చెన్నై పెట్రోలియంలో నాన్ ఎగ్జిక్యూటివ్‌లు

చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (సీపీసీఎల్) 73 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఆన్‌లైన్ టెస్ట్, స్కిల్/ ప్రొఫిషియన్సీ/ ఫిజికల్ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

మొత్తం 73 పోస్టుల్లో అన్‌రిజర్వ్‌డ్-33, ఎస్సీ-17, ఎస్టీ-01, ఓబీసీ-15, ఈడబ్ల్యూఎస్-7 కేటాయించారు. ఈ పోస్టులకు పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి.

1. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (ప్రొడక్షన్): 60 శాతం మార్కులతో కెమికల్/ పెట్రోలియం/ పెట్రోకెమికల్ ఇంజినీరింగ్ డిప్లొమా/ బీఎస్సీ (కెమిస్ట్రీ). ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 55 శాతం మార్కులు సరిపోతాయి.

2. జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్-4 ట్రైనీ: 60 శాతం మార్కులతో కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టుగా బీఎస్సీ.

3. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (మెకానికల్): మూడేళ్ల మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా. జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 60 శాతం మార్కులతో, ఎస్సీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో పాసవ్వాలి.

4. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (ఎలక్ట్రికల్): 60 శాతం మార్కులతో మూడేళ్ల ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిప్లొమా.

5. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (ఇన్‌స్ట్రుమెంటేషన్): మూడేళ్ల ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిప్లొమా 60 శాతం మార్కులతో, ఎస్సీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో పాసవ్వాలి.

ఈ పోస్టులు అన్నింటిలోనూ ట్రైనీ, కేటగిరీ-1, కేటగిరీ-2 అనే మూడు రకాల కేటగిరీలు ఉన్నాయి. ట్రైనీ పోస్టుకు ఉద్యోగానుభవం అవసరం లేదు. కేటగిరీ-1కు ఏడాది, కేటగిరీ-2కు మూడేళ్ల పని అనుభవం ఉండాలి.

5. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (పీఅండ్‌యు-మెకానికల్): 60 శాతం మార్కులతో మూడేళ్ల మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా.

6. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్-4 (పీ అండ్ యు-ఎలక్ట్రికల్): 60 శాతం మార్కులతో మూడేళ్ల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమా.

7. జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్-4 (ఫైర్ అండ్ సేఫ్టీ): మెట్రిక్, ఎన్ఏఫ్ఎస్‌సీ-నాగ్‌పుర్ నుంచి సబ్-ఆఫీసర్స్ కోర్సు పూర్తిచేయాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్

దరఖాస్తుకు చివరి తేదీ: 26.02.2024
ఆన్‌లైన్ పరీక్ష తేదీ: 10.03.2024
వెబ్‌సైట్: http://www.cpcl.co.in/

ఉండాలి. దీంట్లో ట్రైనీ పోస్టులకు అనుభవం అవసరం లేదు. కేటగిరీ-1 పోస్టుకు ఏడాది అనుభవం ఉండాలి.

గరిష్ఠ వయసు: 01.02.2024 నాటికి జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ పోస్టులకు 30 సంవత్సరాలు మించకూడదు. మిగిలిన పోస్టులకు 26 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీ, ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు 3 ఏళ్లు. పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది.

దరఖాస్తు ఫీజు: రూ.500 ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు.

ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, స్కిల్/ ప్రొఫిషియన్సీ/ ఫిజికల్ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

✤ ఆన్‌లైన్ పరీక్ష 120 మార్కులకు.. రెండు భాగాలు. పార్ట్-1లో జనరల్ ఆప్టిట్యూడ్ (వెర్బల్ ఎబిలిటీ, జీకే, రీజనింగ్/ లాజికల్ డిడక్షన్స్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ)కు చెందిన 50 ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-2లో సబ్జెక్టు నాలెడ్జ్‌కు సంబంధించిన 70 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నలన్నీ మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటాయి. వ్యవధి 2 గంటలు. పరీక్షను చెన్నైలోనే నిర్వహిస్తారు.
✤ ప్రతీ తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు.
✤ రాత పరీక్షలో కనీసార్హత మార్కులు సాధించిన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో స్కిల్/ ప్రొఫిషియన్సీ/ ఫిజికల్ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు.
✤ ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహణకు సంబంధించిన తాజా సమాచారం కోసం అభ్యర్థులు తరచూ వెబ్‌సైట్‌ను సందర్శించాలి.
✤ **ఫైర్ అండ్ సేఫ్టీ పోస్టులకు:** రాత పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు ఫిజికల్, ఎండ్యూరెన్స్ పరీక్షలను నిర్వహిస్తారు.

ఎ) ఫిజికల్ టెస్ట్: ఎత్తు 165 సెం.మీ., బరువు 50 కేజీలు, ఛాతీ 81-86.5 సెం.మీ. ఉండాలి.

బి) ఎండ్యూరెన్స్ టెస్ట్: 1. 1.6 కి.మీ. దూరాన్ని 6 నిమిషాల్లో పరుగెత్తాలి.
2. 30 కేజీల డమ్మీలోడ్‌తో 100 మీటర్ల దూరాన్ని 30 సెకన్లలో పరుగెత్తాలి.
3. 4 మీటర్ల తాడుపైకి పాదాలు, చేతులు ఉపయోగిస్తూ ఎక్కాలి.

సి) ఎటువంటి అనారోగ్య, దృష్టి, వినికిడి